సంపుటి 22 సంచిక 91 జూన్ 2016

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



## Vahini

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

## విషయ సూచిక

తొలిపలుకు – ప్రియ జూలూరు ........................................................................................................ 3

సెక్రెటరీ రిపోర్ట్ – ప్రాణ్ జూలూరు ................................................................................................... 4

**కధలు**

కర్ణాటక సంగీతం – వర్ణాలు - వాటి తరువాతి మజిలీలు – గిరిధర్ తిరుమలై ...................................................... 7

సిడ్నీ తెలుగు సీనియర్లు – జయ రవిచంద్రమూర్తి........................................................................... 11

అన్నమాచార్య జయంతి ఉత్సవాలు ........................................................................................ 14

క్యాలెండర్ .............................................................................................................................. 20

**రాజ భాష**

సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల......................................................................................... 19

జూన్ నెల ప్రత్యేక దినములు

13 క్వీన్స్ బర్త్ డే

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, ప్రియ జూలూరుని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some feely available content and material from web purely for informative purposes.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org


| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ పబ్లిషర్ |
|---|---|---|
| ప్రియ జులూరు | - | శ్రీధర్ ఇమ్మడి |

# తొలిపలుకు

తెలుగు అసోసియేషన్ సిడ్నీ వారు సిడ్నీ తెలుగు సమితి వారితో కలిసి జరిపిన ఉగాది సంబరాలు సిడ్నీ ప్రజలనందరినీ ఎంతో అలరించాయి. ఆంధ్ర దేశం నుంచి వచ్చిన గాయనీ గాయకులు, హాస్య నటులతో పాటు మన సిడ్నీ కళాకారులు, చిన్నారులు ప్రేక్షకులను ఎంతో అలరించారు. తెలుగు అసోసియేషన్ సిడ్నీ వారు మరిన్ని మంచి కార్యక్రమాలతో మన ముందుకు మళ్ళీ మళ్ళీ రావాలని ఆశిస్తున్నాను.

ప్రస్తుత పరిస్థితులలో యువ తరానికి మన తెలుగు భాష నేర్పించడం ఏ దేశంలోనైనా కష్ట సాధ్యంగానే వుంది. భారత దేశానికి సందర్శనార్థం వచ్చిన ఇటలీకి చెందిన 15వ శతాబ్దపు అన్వేషకుడు Nicolo Di Conti కి మన తెలుగు భాష సంగీతమయంగా వినిపించిందిట. మన భాషలో ప్రతి పదం సుస్పష్టంగా ఏ అక్షరం మింగేయనవసరం లేకుండా పలుకుతాము. అలాగే మన పదాల చివరి అక్షరాలు హల్లులు అవడం వల్ల కూడా వినడానికి చాలా సొంపుగా వుంటాయి. ఈ కారణాల వల్ల మన భాషని ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని కొనియాడాయన. ఒక భావాన్ని వ్యక్తపరచడానికి అనేక పదాలు వున్నాయి మన భాషలో. సందర్భానుసారంగా ఆవేశాన్ని బట్టి మన భావ ప్రకటన ఎన్నో విభిన్న పదాలతో వ్యక్త పరచవచ్చు. మన కవులు అత్యంత మధురంగా తమ కవితల్లో ఈ పదాల అల్లికలోని రమ్యతను మనకి చూపించారు. చిన్నప్పుడు 'తారంగం తారంగం తాండవ కృష్ణ తారంగం' అని మనం నేర్చుకుని, మన పిల్లలకి 'రింగ్ అ రింగ్ ఓ రోజెస్ పోకెట్ ఫుల్ ఆఫ్ పోసీస్' అని నేర్పుతున్నాం. ఈ దేశంలో స్థిర పడ్డాక నేర్పడం తప్పదు. నేనూ నా పిల్లలకి నేర్పాను. కానీ ఇబ్బంది ఎక్కడ వచ్చిందంటే, ప్రీ స్కూల్ లో ఈ పాటలు నేర్చుకుని మూడో క్లాస్ కి వచ్చిన మా అబ్బాయి, ప్రీ స్కూల్ లో ఈ రైం నేర్చుకొని వచ్చిన తన చెల్లిని ఆ రైం పాడవద్దు అని గోల చేసినప్పుడు. 'నువ్వు చిన్నప్పుడు పాడవు కదరా', అని అడిగితే, 'అప్పుడు అర్థం తెలియక పాడాను. ఇప్పుడు తెలుసు కనుక పాడను' అని వాడు అన్నప్పుడు వచ్చింది నాకు ఇబ్బంది. ఈ సంఘటనలో నేను సిగ్గు పడాల్సిన విషయం ఏమిటంటే, వాడు చెప్పేవరకు నాకు ఆ రైం అర్థం తెలియదు. రైం వినడం తప్ప ఎప్పుడూ దాని వెనకాల వుద్దేశం ఏమిటి అని ఆలోచించలేదు. 'సరే ఐతే నీకు మంచి తెలుగు రైం నేర్పుతాను' అని చేత వెన్న ముద్ద పద్యం నేర్పించా ఇద్దరికి. అంతే, ఆ తరవాత వాళ్ళకు ఆసక్తి లేకపోవడం అనండి, నాకు ఓపిక లేకపోవడం అనండి మరి ముందుకు సాగలేదు.

పిల్లలలో తెలుగు భాషపై ఆసక్తి పెంపొందించడం అంత సులభమైన విషయం కాదు. మన సంస్కృతితో పాటు మన భాషని కూడా మన భావి తరాల వారికి అందించడానికి మనం మన వంతు కృషి చేయాలి. 'తెలుగు భాష నేర్చుకోకపోతే వచ్చే ఇబ్బంది ఏమిటి?' అంటే సమాధానం ఏమీ లేదు. కానీ అమ్మ లాలి పాటలోని ఆర్ద్రత అర్థం కావాలంటే మరి అమ్మ భాష మనకు తెలియాలి కదా ....

\- మీ ప్రియ జులూరు

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శివ శంకర్ పెద్దిభొట్ల 0430 190 012


వైస్ ప్రెసిడెంట్: గోపాలక్రిష్ణ గటిగంటి 0433 333 585


సెక్రెటరీ: ప్రాణ్ జులూరు 0424 168 319


ట్రెసరర్: మధు బైరెడ్డి 0425 209 397



కమిటీ మెంబర్: కృష్ణమూర్తి తూప్రాన్ - 0422 343 189


కమిటీ మెంబర్: రాంబాబు మట్టా 0435 398 440


కమిటీ మెంబర్: శ్రీనివాసరావు కూచి - 0413 362 797

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి 0430 002 130


వాహిని ఎడిటర్: ప్రియ జులూరు 0403 110 772


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్ మల్లిక్ రాచకొండ - 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్ శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ మాస్టర్ : శ్రీధర్ ఇమ్మడి 0400 031 546

## UIA మెంబర్స్

ప్రస్తుతం ఖాళీ

ప్రస్తుతం ఖాళీ

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్ రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Respected Telugu Community Member,

Greetings!

A big thank you to the Telugu Community who made the Ugadi function a grand success and memorable for years to come. It was a joint event between Telugu Association Sydney (STA) and Australia Telugu Samithi (ATS) for the first time in last 15 years. The Event was started on time around 4.30Pm and went on till 11.00PM. The Hall was fully packed with a record audience of over 900 people for the first time.

The stage has been decorated by chief guests Indian Consulate General Mr B. Vanlalvawna, Mr Geoff Lee MP Parramatta, Mrs. Jody McKay MP Strathfield, Mr. Chalapathi Rao Tammareddy Character Actor, and Mr. Jagadish Chennupati who has received highest Civilian Award here in Australia.

The program was hosted by Master of Ceremonies, Abinaya Krishna and Mirch Radio RJ Mirchi Bhargavi. Whilst first half an hour was showcased by Sydney local talent, rest of the program was mesmerised by songs Dhanujay and Lipsika with their melodious and multi-talented artists Abhinaya Krishna, Bhargavi, Ramu and Ravi with their skids and jokes. The 45 minutes of Anantha Sri Ram's speech has taken the audience much closer to the 'Telugu Sahityamu'. The entire program was enjoyed and hailed by all ages and groups of audience.

Swagath and Darbar Restaurants have provided a delicious dinner on the Day, thanks to Vinay. Also a special thanks to all the sponsors, who have been supporting us all times with no expectations in return.

It is also first time we have managed to coordinate with four other Telugu teams across the country such as Melbourne, Adelaide, Brisbane and Canberra to share the travel costs of overseas artists.

I am sure you all will join me congratulating all the teams including executive teams STA & ATS, subcommittees STA and volunteers who played key role from behind for this success by putting unprecedented effort, commitment.

We have planned a second event of senior's forum on 12 June 2016 between 2PM and 5.30PM at Ermington Community Centre. The event is specific to life members who are 55 and over. Please take part and enjoy the privileges STA offer to its senior members. There are number of activities planned for day, please refer to the flyer included in new few pages this month's newsletter.

As like every year, we are organising fund raising event for Cancer council on 26th June 2016 between 2.30PM and 7.30PM at Ermington Community Centre. Please refer to the flyer included in this month's Vahini for more details.

On behalf of executive Committee, I would like welcome new life members into the Association.

| | | |
|---|---|---|
| Mr. Chandu Galla | Mr. Ramesh Manne | Mr. Srinivas Vaddiparti |
| Mr. Gopichand Punkala | Mr. Ravi Babu Annamaneni | Mr. Srinivas Rao Ramineni |
| Mr. Hari Prasad Seethala | Mr. Ravi Sankar Kota | Mr. Sudhakar Inturi |
| Mrs. Hemantha Kolli | Mr. Ravikanth Chekuri | Mr. Suryanarayana Putluri |
| Mr. Jagadish Cherukuri | Mr. Sambasiva Rao Dasari | Mr. Veerraju Gunnam |
| Mr. Lakshmi Venkat Vemuri | Mr. Shankar Chelamalla | Mr. Vijay Krishna Raju Ruddarraju |
| Dr. Mahesh Ghantasala | Mrs. Sirisha Alla | |

Best Wishes,

Pran Juluru






# SUNDAY 26TH JUNE, 2016

**Vanitha Mandali (Women's wing, a Sydney Telugu Association initiative) would like to invite you all with family and friends to Australia's Biggest Morning Tea – A NSW Cancer Council fund raising dinner event. The funds raised at the event would go a long way to support the good work that the NSW Cancer Council is doing. The evening is filled with cultural and fun filled activities which includes Kuchipudi and Tolly/Bollywood dances, traditional and filmy (vocal and instrumental) music, fancy dress for adults, quiz, games, face painting for children, nail designs, mehendi, saree stall, sweets and snack sale etc.**




**If you are unable to attend the above event, you can support the good cause by making online donations:**

**Time: 2.30pm - 6.30pm.**

**Where: Ermington Community Hall, 8 River Road, Ermington NSW 2115 (Limited onsite parking available).**

**Dress Code: Indian.**

**Dress Colours: Pink and Blue (Navy or Royal Blue)**

**Entry Fee: $10 per person (includes entrée, coffee/tea, dinner and dessert).**

**The event's expenses are sponsored by Sydney Telugu Association and all collections raised on the day will be donated to NSW Cancer Council.**

**Contact Details:**

**Smt Shoba Vennelakanti**
**Vanitha Mandali Co-ordinator**
**Phone: 0409 420 097**

**Smt Sasi Kala Raghavulu**
**Phone: 0413 328 763**

**Smt Vani Motamarri**
**Phone: 0418 184 111**

**Smt Bhanu Varanasi**
**Phone: 0404 526 786**

**Smt Lakshmi Theertham**
**Phone: 0402 345 007**

**Smt Lakshmi Danthurty**
**Phone: 0425 922 259**


INDIAN CUISINE
blu ginger
CANBERRA
Address: 5 Genge St,
Canberra ACT
Phone: (02) 6247 2228
MON - THURS
11:30am – 3:00pm
5:00pm – 10:00pm
FRI - SAT
11:30am – 3:00pm
5:00pm – 11:00pm
SUN
11:30am – 3:00pm
5:00pm – 10:00pm
Web: bluginger.com.au


Mirch Masala
INDIAN CUISINE
Sai K Annamaneni
Shop 3, 41 The Boulevarde
Strathfield, NSW 2135
tel 02 97463889
fax 02 97465889
mob 0433 143 143
web: www.mirchmasalaindian.com.au
Open for Lunch and Dinner 7 days a week
Mirch Masala Indian Cuisine Signature dishes are made to delight with every bite
We deliver to Burwood, Enfield, Homebush, Homebush West,
North Strathfield, Strathfield and Strathfield South

# వర్ణాలు – వాటి తరువాతి మజిలీలు

*రచన : డాక్టర్ గిరిధర్ తిరుమలై*

క్రిందటి సంచిక వరకు మనము కొన్ని ముఖ్యమైనట్టి విషయాలను తెలుసుకున్నాము. ఒక సారి పునరావలోకనం చేసుకుందామా మరి. ఇంత వరకు మనము సరళి వరసలు, జంట వరసలు, హెచు స్థాయి, తగ్గు స్థాయి, దాటు వరసలు, అలంకారములు, గీతములు, జతిస్వరములు, స్వరజతులు, వర్ణములు అంటే ఏమిటి, వాటినెలా నేర్చుకోవాలి, అందులో వున్న సవాళ్లు మరియు వాటి ఔచిత్యం ఏమిటి, ఇవి నేర్చుకోవడం వల్ల లలిత సంగీతం లేదా భజన సంప్రదాయ సంగీతము లేదా కర్ణాటక సంగీతం ఒక పద్ధతి లో నేర్చుకోవడం ఏ విధంగా సులభమవుతుంది అనే విషయాల గురించి చర్చించుకున్నాము.

ఒక్క చిన్న విషయం! లలిత సంగీతం లేదా భజన సంప్రదాయ సంగీతము నేర్చుకోవడానికి సరళి వరసలు, జంతి వరసలు, ఒకందుకు హెచు స్థాయి, తగ్గు స్థాయి, దాటు వరసలు చాలానే సాయం చేస్తాయి – కాని నేర్చుకోవడం తప్పనిసరి కాదు. లలిత సంగీతం లేదా భజన సంప్రదాయ సంగీతము పాడటానికి, ఒక స్థాయి దాక కొన్ని రాగాల లక్షణాలు తెలుసుకోవడం మరియు కొన్ని తాళాలను గురించి తెలుసుకోవడం చాలా సహాయ పడుతుంది. శ్రీ అన్నమాచార్య సంకీర్తనలు, శ్రీ పురందర దాస దేవర నామములు పాడటానికి - ఖచ్చితంగా - అలంకారములు, గీతములు, జతిస్వరములు, స్వరజతులు, వర్ణములు నేర్చుకోవడం ఒక తప్పనిసరి అవసరం బహుశా కాకపోవచ్చు.



నిస్సందేహంగా వర్ణం దశ ఒక చాలా చాలా ముఖ్యమైన, ఒక క్లిష్టమైన దశ ఈ మన సంగీతాధ్యయనంలో.

వర్ణం తరువాయి  దశ  మరొక మహా పెద్ద ఎత్తు -   కీర్తనలు, సంకీర్తనలు, కృతులు, దేవర నామములు, జావళిలు, పదములు, రాగ లక్షణాలు, స్వర ప్రస్తారం( development of swara parsthaaram, patterns, rhythmic, పేర్వేరు రాగాలో,  రాగమాలిక) , రాగ ఆలాపన, నెరవల్, రాగం-తానం-పల్లవి, రాగ మాలికలు, తిల్లానాలు, తాని ఆవర్తనం - మరి ఇంకా ఎన్నెన్నో నేర్పబడుతాయి. వీటన్నికి ఒక చాల ముఖ్యమైన pre-requisite ఏమిటంటే మన  వెనుకటి సంచికలలో చర్చించుకున్న దశలు అన్నింటిలో చాలా మంచి పాండిత్యం సంపాదించడం. మీరు ఎంత బాగా సాధన చేసి పాండిత్యం సంపాదిస్తే మీకు అంత మంచిది - ఇది అంత సులభమైన విషయం కానే కాదు, unless you are a born genius/ super intelligent & creative.   వర్ణం దశకు మీరు వచ్చేప్పటికి మీరు కొన్ని రాగాలను, కొన్ని తాళాలను, స్వరముల-సాహిత్యముల అనుబంధం ఎలా వుంటుంది, కొంతమంది వాగేయకారుల పేర్లు , కొన్ని వాద్యములను గురించి, కచేరి అంటే ఏమిటి, నవ భక్తి , నవ రసాలు, నాదోపాసనం, the creativity, emotional part of mind-body-soul, - ఎలా వుంటుంది - ఇలాంటి విషయాలు కొద్దో గొప్పో  తెలుసుకుంటారు. అంతే  కాకుండా ఎన్నెన్నో ప్రశ్నలు మీకు మనస్సులో ఒకటి తరువాత ఒకటి  వస్తూ వుంటాయి.

కొంత మందికి ఇంకా ఇంకా తెలుసుకోవాలనే తపన, కొంతమందికి 'అమ్మబాబోయి ! కర్నాటక సంగీతము అంటే ఇంతటి మహా సాగరమా' అన్న భావన లేదా అనుభవం, ఇంకొంత మందికి సంగీతాన్ని ఆస్వాదిస్తూ ఆనందించే మంచి అనుభవం - ఇంకొంత మందికి పైన చెప్పిన అన్ని భావనలు, మరికొందరిలో గాత్రం నేర్చుకుంటున్న వారు లేదా






Hyderabad - 2 Properties for Sale

Ultra modern, 2 bed room (with potential for 3rd bedroom), independent home on 488sq yds, with Puja room, Kitchen with family, built on western concept, with air/con., internal laundry, store room. Home has L shape living and dining area with panaromic views of the city from backyard along with servant quarters and 2 car spaces. Bed rooms have attached bathrooms with air/con. & dressing rooms.

The house is in Mahindra Hills Secunderabad.
Also separate land 488sq yds for sale at the same above address
Contact with details ktd2639@gmail.com

వాయిద్యం నేర్చుకుంటున్న వారు గాత్రాన్ని  అధ్యయనం చేయాలనుకోవడము, మరి కొందరికి గాత్రంతో పాటు ఒకటి రెండు వాద్యాములు నేర్చుకోవాలనిపించడము , మరి కొందరికి ' అబ్బ మన వల్ల కాదు, ఈ సంగీతం నేర్చు కోవడం, మరి నేనొక శ్రోత గా వుంటూ , నేను ఈ ఆనందకరమైన కళని ఆస్వాదిస్తాను' - లాంటి అనుభవాలే కాకుండా ఇలా ఎన్నెన్నో అనుభవాలు మీకే కాకుండా మరందరి కలుగుతాయి. కాని ఇదే కర్నాటక సంగీతంలోని నిజమయిన మజిలీలతో కూడిన అసలయిన ప్రయాణం.

"The Science of music must be learnt but the art should be presented aesthetically" - Sangeetha kalaanidhi Sri Nedanuri Krishnamurthy.

కీర్తనలు నేర్చుకోవడం అనేది మరొక పెద్ద ప్రయాణం. సాధారణంగా మీ గురువు మొదటిలో చిన్న చిన్న పాటలు మీకు విశదీకరిస్తూ నేర్పుతారు. ఆ విధంగా, ఏ పాటను ఎలాంటి కోణం నుండి - ఎన్ని కోణాల నుండి వినాలి, అసలు ఒక పాటను వింటున్నపుడు ఎటువంటి విషయాలు అర్థం చేసుకోవాలి - లాంటి విషయాలు చెపుతారు.

ఒక అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే మీరు ఎప్పుడు వేదికపై శ్రోతల ముందు మీ విద్యను ప్రదర్శించ వచ్చు అన్న నిర్ణయం మీ గురువు గారికి వదిలేయండి . దయచేసి మీరు మీ గురువు గారికి ఇలాంటి విషయాలలో సలహాలు ఇవ్వడం లేదా నిర్దేశించడం చేయకండి. ఇహ పొతే గాత్రం అభ్యసిస్తున్నవారికి ఎలా కొన్ని ప్రత్యేక పద్ధతులు - మచ్చుకు గాత్ర శుద్ధి - ఎంత ముఖ్యమో, అలాగే ఒక వాద్యం నేర్చుకుంటున్న వారికి కొన్ని ప్రత్యేక పద్ధతులు నేర్చుకోవడం చాల ముఖ్యము.  'ఓ! రంగ శాయీ ; అక్షయ లింగ విభో, ' లాంటి కీర్తనలు నేర్చుకోవడం మరియు వాటిని పాడడము కూడా సవాలుగా వుంటుంది . విషయం ఏమిటంటే  प्रनतार्थि हर प्रभो అన్న ఒక కృతి, శాస్త్రీయ సంగీతంలో – ఈ భూమండలంలో ఎలాంటి సంప్రదాయం తీసుకున్నా – అత్యంత నిడివి కలిగిన కృతి. ఈ కృతిలోని స్వరాలు వ్రాయడానికి ఎనిమిది A4 పేజీలు కావలసివస్తుంది. అందుకనే కర్నాటిక సంగీతంలో వర్ణముల తరువాత ఈ ప్రయాణం అత్యంత క్లిష్ట తరము, కానీ గమ్యం చేరగలిగితే అత్యంత మనోహరమైన మానసోల్లాహాన్ని పొందగలిగే మార్గము.

కర్ణాటక సంగీతం పాటలను నేర్చుకోవడము - కీర్తనలు గాని, కృతులు గాని, రాగమాలికలు గాని, కొన్ని చాలా బాగా established సంకీర్తనలు, దేవర నామములు నేర్చుకోవడము – ఇదంతా అంచెలంచెల ప్రయాణం.





ఒక పాటలో ( కృతి గాని, కీర్తన గాని, రాగమాలిక గాని, దేవరనామము గాని లేదా సంకీర్తన గాని) సాధారణంగా ఒక పల్లవి, కొన్ని చరణాలు వుంటాయి - పోతే, కృతి కి, కీర్తన కు ఒక అను పల్లవి కూడా వుంటుంది. ముత్తుస్వామి దీక్షితుల వారి కీర్తనలు కొన్ని పల్లవి ఒక చరణం మాత్రమే వుంటాయి - వీటిని సమిష్టి చరణం అంటారు.

కీర్తనలు, కృతులలో కొన్ని ముఖ్యమైన లక్షణాలు ఉంటాయి . వీటిని గురించి మరియు కీర్తనలను, కృతులను నేర్చుకోవడం గురించి రాబోయే సంచికలలో తెలుసుకుందాము.

ఇప్పటికి సెలవు.

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.



# సిడ్నీ తెలుగు సీనియర్స్ STS FORUM

*రచన : **శ్రీమతి జయ రవిచంద్రమూర్తి J.P***

సిడ్నీ తెలుగు సీనియర్స్ వేదిక లేదా ఫోరం ఏప్రిల్ 3 న  సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో కోఆర్డినేటరు శ్రీ రవిచంద్రమూర్తి గారి సహకారంతో ఎంతో వైభవముగా దాదాపు 70 మంది మెంబర్ల సమక్షంలో ప్రారంభం అయ్యింది. ఇది ఎప్పింగు లో జరిగింది. మన సిడ్నీకి దాదాపు 40 సంవత్సరాల క్రితం వలస వచ్చిన ప్రముఖులు శ్రీ తెన్నేటి సుందర రామయ్య గారి దంపతులు, డాక్టరు హేమ చంద్రరావు గారి దంపతులు, డాక్టరు ఊటుకూరి సత్యనారాయణ గారి దంపతులూ ఆనాటి జ్యోతులను వెలిగించి కార్యక్రమానికి నాంది పలికారు. తెలుగు అసోసియేషన్ కార్యకర్తలు ప్రెసిడెంటు శ్రీ శివా పెద్దిభొట్ల గారితో సహ్ అందరూ ఎంతో సాదరంగా ఈ కార్యక్రమ నిర్వహణకు అడుగడుగునా చేయూతను ఇచ్చారు. ఇక (STS Group) కోఆర్డినేటరు రవి గారు ఆనాటి కార్యక్రమాన్ని ఒక వర్క్ షాప్ లా నిర్వహించి ప్రతి ఒక్క సీనియర్ నుంచి వారి సూచనలను వ్రాత పూర్వకముగా సేకరించారు. ప్రతి ఒక్కరు అత్యంత ఉత్సాహంగా ఈ సూచనలు ఇవ్వటానికి ముందుకు వచ్చారు.

ఈ సూచనల సమాహారం ఇలా ఉన్నది. ఒక సీనియర్ మాతృమూర్తి ఈ కార్యక్రమాని కి వచ్చి   పాలుపంచుకుని ఇలా అన్నారు. "మేము ప్రతి  ఒక్క స్థానిక సామూహిక కార్యక్రమలకు వస్తున్నాము వచ్చి కుర్చీలో కూర్చుండి పోయి కార్యక్రమాలను తిలకించటమే తప్ప నలుగురిని పలకరించే  అవకాశమే ఉండటము లేదు. ఈ రోజు ఇలా ఈ ఫోరం ద్వారా ఇలా అందరము ఒక చోట కూర్చుని నోరారా కబుర్లు చెప్పుకోవటము ఆనందంగా ఉంది. ఇలా మాట్లాడుకుని  ఎన్ని సంవత్సరాలు అయ్యిందో" అన్నారు. ప్రతి నో టా ఇటువంటి మాటలే. కొందరు "ఖచ్చితము గా చెప్పారు" దయచేసి "మాకు కూర్చోపెట్టి " వాళ్ళను వీళ్ళను పిలిచి "లెక్చర్లు వద్దు. మాకు అటువంటి లెక్చర్లు వినాలి అంటే టీవీ లు ఉన్నాయి, లేదా ఇంటర్నెట్ లో బోలెడు విశేషాలు ఉన్నాయి. మాకు మాత్రము "లెక్చర్లు ఇప్పించకండి " అని మొహమాటము లేకుండా చెప్పరు. ఇక అధిక సంఖ్యలో మెంబర్లు "ఇండోర్ గేమ్స్ కావాలని, అన్నిటి కన్నా అతి ముఖ్యమైన సమస్య "వృద్ధులకు" ఒక మంచి హాస్పిటల్ కావాలి అని, దాని గురించి ఏవైనా సమాచారం అందించమని అడిగారు. నిజమే ఇప్పుడు పెద్దలకు

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

కావలసింది వచ్చిన వారిని కుర్చీలలో కూర్చో పెట్టి "లెక్చర్లు" ఇప్పించటము కాదు, ఈ లెక్చర్లూ టీవీ నిండా ఉంటూనే ఉన్నాయి. అంతే కాకుడా పెద్దలు అనగానే వీరూ చదువుకున్నవారు మానసికం గా ఎదిగినవారు వీరికి జీవితం గురించి వృధాప్యం గురించి ప్రత్యేకం గా కూర్చోబెట్టి చెప్పవలసిన అవసరము లేదు. వారికి కావలసినవి, ఆరోగ్య సంబంధమైన సూచనలు , మెడిటేషన్, యోగా, మెదడుకు మేత పెట్టే బోర్డ్ గేములు, అవకాశాన్ని బట్టి పచ్చటి బయలు లో నడక (walking ) అదే వ్యాయామము అన్నమాట, అలాగే అందరూ కలసి ఎక్కడికైనా వన విహారానికి అదే  పిక్నిక్ కి వెళ్ళటము ఇలాంటి కార్యక్రమాలను అందించమని అర్థించారు.

కాబట్టి రాబోయే ఈ సీనియర్స్ ఫోరంలలో వచ్చిన మెంబర్లను కూర్చోబెట్టి "ఎక్కడెక్కడి నుంచో ఎవరెవరినో పిలిపించి" మాట్లాడించి "వచ్చిన మెంబర్ల సమయాన్ని వృధా చెయ్యకుండా" వారు కోరుకున్న కార్యక్రమాలను "కోఆర్డినేటరు" అందించాటినికి ప్రయత్నిస్తానని తెలియ చేసారు. మరి మరిన్ని ఎన్నో మంచి కార్యక్రమాలను మన పెద్దలకు అందించటానికి ముందుకువచ్చిన ఈ పెద్దల కోసము ఏర్పాటు చేసిన ఈ సిడ్నీ తెలుగు సీనీయర్స్ ఫోరంకు హార్ధిక శుభాకాంక్షలు ..





Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

# అన్నమాచార్య జయంతి ఉత్సవాలు

రచన : శ్రీమతి లత పరమాత్ముని

పరమ పద నాధుని పాద పద్మాలకు తన పద కవితలతో పదే పదే నీరాజనాలందించిన పరమ భక్త శిరోమణి, శ్రీ వెంకటేశ్వర స్వామి అంతరంగిక భక్తుడు, స్వామిపై 32,000 కీర్తనలను రచించి గానం చేసిన వాగ్గేయ కారుడు, శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు.

అన్నమాచార్యుని జీవిత చరిత్ర తెలియని తెలుగు వారు వుండరంటే అతిశయోక్తి కాదు.

క్రీ. శ. 1408 సంవత్సరములో వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో నందకాశ సంభూతుడుగా జన్మించిన అన్నమయ్య జన్మకు ఒక విశేషమైన కారణం వుంది.

వేంకటాచలపతిగా, ఏడుకొండల వానిగా, సప్తగిరీశునిగా, శ్రీనివాసునిగా, అడుగడుగు దండాల వానిగా, ఆపద మొక్కులవానిగా, అనేక విధాలుగా భక్తులందరితో పిలవబడి, కొలవబడుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామికి - తన తెలుగు ప్రజలు, తన వర ప్రసాదాన్ని, దాతృత్వాన్ని, ఉదార కీర్తిని, ఇంకా గొప్పగా అర్థం చేసుకోవాలని తెలుగు వారి ఇలవేల్పుగా స్థిర పడిన తిరుమలేశుడు అత్యంత ఆనందంగా తనను గురించి ప్రచారం చేయదలచుకొని, దానికి తగ్గ మార్గాన్ని అన్వేషిస్తున్న నేపథ్యంలో, ఈ కార్యానికి తనకు అత్యంత సన్నిహితంగా, అంతరంగికంగా మెలిగే వారు మాత్రమే తన గురించి చక్కగా ప్రచారం చేయగలరని నిర్ణయించుకుని, తనకు అన్ని వేళలా అత్యంత సన్నిహితంగా వుండే సూర్య ఖఠారి అనే నందక ఖడ్గాన్ని ఆ పనికి వినియోగించారు.

స్వామి వారి ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి తిరుమల క్షేత్రంనుండి కదలిన ఆ ఖఠారి - తెలుగు నేలపై తాళ్ళపాక గ్రామంలోని పుణ్య దంపతులు - నారాయణ సూరి, లక్కమాంబల గర్భంలో ప్రవేశించి - అన్నమయ్యగా అవతరించడమే నందకాంశ సంభూతుడైన అన్నమయ్య జననం. కారణ జన్ముడైన అన్నమయ్య చిన్న నాటినుంచే అమృత కావ్యంగా, పరమానందంగా వేంకటేశ్వరుని స్తుతిస్తూ వింత వింతలుగా సంకీర్తనలు ఆలపించే వాడు.  పదహారు సంవత్సరాల వయసు వచ్చే సరికి అన్నమయ్య, స్వామి ఆదేశం మేరకు రోజుకొక్క సంకీర్తన తక్కువ కాకుండా రాయడం మొదలు పెట్టారు.

వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహాన్ని పొందిన అన్నమయ్య ఆ అనుగ్రహాన్ని, తానొక్కడే కాక అనంత కోటి తెలుగు ప్రజలు కూడా పొందాలన్న ఆరాటంతో వూరూరా వాడవాడ తిరుగుతూ, త్రికరణ శుద్ధిగా వేంకటేశ్వరునిపై పద కవితలల్లి ఆయన మహిమలను, లీలలను, తెలుగు నాట, తెలుగు నోట అజరామరంగా ప్రచారం చేశారు.

తన 95 సంవత్సరాల జీవిత కాలంలో 32,000ల శృంగార, ఆధ్యాత్మిక, వైరాగ్య పద కవితలను రచించిన అన్నమయ్య తన కవితలన్నిటినీ, ఆ వేంకటేశ్వర స్వామి పాదపద్మాలకు పుష్పాలుగా సమర్పించి -

"ఒక్క సంకీర్తనే చాలు ఒద్దికై మము రక్షింప

తక్కినవి నీ భాండారాన దాచి వుండనీ"

అని ఆ వేంకటేశ్వర స్వామిని నిర్దేశించిన భక్తాగ్రేశ్వరుడు అన్నమయ్య.

ఇలా సుమారు 95 యేండ్ల పాటు ఆనంద నిలయంలోని వేంకటేశ్వర స్వామినుండి విడివడి, విసిష్ఠమైన పాంచ భౌతిక శరీరంతో సాక్షాత్తు హరి అవతారంగ నడయాడుతున్న నందక ఖడ్గం, స్వామివారితో విరహం భరించలేక - క్రీ. శ. 1503 దుంధుభి నామ సంవత్సర పాల్గుణ బహుళ ద్వాదశి నాడు - అన్నమాచార్యులు - తమ పాంచ భౌతిక దివ్య శరీరాన్ని వదిలి పెట్టి - పూర్వపు నంద ఖడ్గంగ మారి, స్వామివారి నాభి ప్రదేశంలో దివ్యాలంకారమై వెలసినాడు.

అన్నమయ్య సంకీర్తనలు భక్తి, ఆధ్యాత్మిక, శృంగార, వైరాగ్య భావనలే కాక, నిత్య జీవితంలో మనం ఆచరించవలసిన ధర్మాలను, నైతిక విలువలను ఎన్నింటినో ప్రభోదిస్తాయి. అలనాటి అన్నమచార్యుని ధ్యేయాలను దృష్టిలో పెట్టుకొని అన్నమయ్య సంకీర్తనలను నిత్య జీవితంలో మనం ఆచరించవలసిన ధర్మాలను, నైతిక నియమాలను, మనం ఆచరిస్తూ రాబోయే తరాలకు అన్నమయ్య పద సంపదను అందించడం అన్న బాధ్యతతో అన్నమయ్య బృందాన్ని నెలకొల్పారు సిడ్నీ నగర వాసులైన శ్రీమతి శోభా వెన్నెలగంటి గారు, శ్రీ గిరిధర్ తిరుమలై గారు మరియు శ్రీ కిరణ్ పరమాత్ముని గారు. 2004 సంవత్సరం లో నెలకొల్పబడిన ఈ బృందానికి చేదోడుగా కొంత కాలం నిలిచారు శ్రీమతి భాను వారణాశి గారు, శ్రీమతి అరుణ చంద్రాల గారు.

ప్రతి సంవత్సరం తిరుమల తిరుపతిలో వైశాఖ శుద్ధ పౌర్ణిమ నాడు అన్నమాచార్య జయంతి ఉత్సవాలు నిర్వహించబడతాయి. అదే సంప్రదాయానుసారం సిడ్నీ అన్నమయ్య బృందం ప్రతి సంవత్సరం మే రెండవ ఆదివారం ఈ జయంతి ఉత్సవాలను Helens Burg వెంకటేశ్వర ఆలయంలో నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం మే 8 వ తారీఖు ఈ ఉత్సవాలు జయప్రదంగా నిర్వహించబడ్డాయి.

ఈ ఉత్సవాలలో పాడటం కోసం అరుదుగా వినిపించే పాటల సేకరణ శ్రీ కిరణ్ పరమాత్ముని గారిదైతే, శ్రీ గిరిధర్ తిరుమలై గారు ఆ పాటలను వీనుల విందుగా స్వరపరుస్తారు.

- వీరిరువురి సమిష్టి కృషి "MP3" రికార్డింగ్ రూపంలో స్థిరపడగా,

- వాటిని సభ్యులందరికి అందచేసి, అన్నమాచార్య బృంద సాధన తరగతులకు సంబంధించిన ఇతర విషయాలనెన్నింటినో చూసుకోవడం శ్రీమతి శోభా వెన్నెలకంటి గారు సంవత్సరం పొడుగునా నిర్వహించే భాధ్యత. ఎంతో ప్రణాళికతో నడుపబడుతున్న ఈ బృందం, నెలకొక సారి హోం బుష్ బాయ్స్ హై స్కూల్లోని ఒక తరగతి గదిలో నిర్ణీతమైన సమయంలో కలుసుకుని, రెండు మూడు గంటలపాటు అన్నమాచార్యుని కీర్తనలను నియమ బద్ధమైన పద్ధతిలో సాధన చేస్తారు. తన కళా కౌశవంతో, నైపుణ్యంతో, వేంకటేశ్వరుని స్వామి మీద కల అనంతమైన భక్తి శ్రద్ధలతో శ్రీమతి సుజాత జగపతి రాజు గారు జీవ కళ ఉట్టిపడునట్లు చిత్రీకరించిన అన్నమాచార్యుని చిత్రపటం, ఈ బృందానికి లభించిన ఒక అమూల్యమైన ఆభరణం.

అన్నమాచార్య కీర్తనలు త్యాగయ్య కీర్తనలవలె నాద ప్రధానము కావు. ఇవి భావ ప్రధానములు. కాబట్టి అన్నమాచార్య బృందంలో కీర్తనలు ఆలపించే వారికి భక్తి భావము ప్రధానాంశంగ వుంటుంది. అన్నమాచార్యుని కాలంలో ఈ కీర్తనలను ఎలా పాడేవారో మనకు పూర్తిగా తెలియదు. ఇప్పుడు ఒకొక్క పాటను పలువురు పలురకాలుగ పాడుతున్నారు. కొందరు త్యాగరాజ

కీర్తనల పద్ధతిలో పాడగా మరి కొందరు భజన పద్ధతిలో పాడుతుంటారు. అంతే కాక ఆధునిక గాయకులు గానమొనర్చుటకు అనువుగాని పద్ధతిలో చాలా సంకీర్తనలు వున్నట్లు సంగీత విద్వాంసుల అభిప్రాయం. అందువలననే 14,000 సంకీర్తనలు లభించినను వాటిలో ప్రచారము పొందిన పాటల సంఖ్య చాలా తక్కువ. పాడిన పాటలే గాయకులు పదే పదే పాడుట కూడా వినుచున్నాము. ప్రచారములో రాక మరుగున పడి వున్న సంకీర్తనలను వెలుపలికి తీసి వాటిని సంగీత నియమబద్ధంగా స్వరపరచి సాధన చేయడం యీ సిడ్నీ అన్నమయ్య బృందం యొక్క విశేష ఆకర్షణ.

అన్నమాచార్య బృందం సభ్యులందరు ఎంతో భక్తి  శ్రద్ధలతో గురు ముఖంగా యీ కీర్తనలను సాధన చేసి ప్రతి సంవత్సరం అన్నమాచార్య జయంతి సంధర్భంగా శ్రీ వేంకటేశ్వర ఆలయ గర్భ గుడిలో ఆయన ఆంతరంగిక భక్తుడైన అన్నమాచార్యుని చిత్రపటాన్ని అలంకరింప చేసుకుని ఆనందోత్సాహాలతో తాము సాధన చేసిన కీర్తనలను భగవంతునికి సమర్పించుకుంటారు. తదనంతరం ఆ వేంకటేశ్వరునికి మంగళ హారతులతో, ఎంతో భక్తితో తాము చేసిన ప్రసాదాలతో నీరాజనం చేసి, ఆ ప్రసాదాలను భక్తులందరికి పంచుతారు.

పదిహేనవ శతాబ్దం నాటి అన్నమాచార్యుని కీర్తనలను, ఆనాటి సాహిత్యాన్ని, అందరిని ఆకట్టుకునే విధంగా ప్రచారం చేయాలంటే కేవలం భక్తి శ్రద్ధలు మాత్రమే సరిపోవు. అమృత తుల్యమైన భాషలో అన్నమయ్య వ్రాసిన ఆధ్యాత్మిక శృంగార పద కవితల గురించి వాటిని స్వర పరచిన రాగాల గురించి తరువాయి సంచికలో తెలుసుకుందాము.




Belhaven Manor a function lounge
Celebrate life with a taste of heaven n essence of beauty
Belhaven
Invites You
to be among the first to experience our
new function centre right in the heart of Wentworthville
Belhaven Manor
Belhaven Manor is a stunning Tuscan inspired venue, elegantly designed around antique style features, gorgeous courtyards, water fountains, and a sweeping private balcony. Belhaven Manor strives for excellence, and to give our clients a personal one on one experience.
Whether your event is an intimate dinner or large scale wedding, we have a room to suit all. Our 3 private self-contained rooms, all featuring simplistic elegance and outdoor areas are perfect for your wedding, engagement, birthday or even a christening or communion, and are designed to allow your personal taste to flow through. With an extensive modern menu, your guests will enjoy an enchanting dining experience.
Contact Us
82 Station Street
Wentworthville - 2145
Jyothi Arshanapalli : +61 415 129 999
Sanjay Siripiri : +61 403 437 683
@
YourBelhaven@gmail.com
www.belhavenmanor.com.au

# Sydney Telugu Seniors Forum Invitation

As promised in our inaugural seniors forum (conducted on 3 April 2016), we are oranising our second event on 12 June 2016 (Sunday from 2 to 5.30 PM). As indicated in our earlier communication, we would like to invite all the life members of our Telugu Association and/or their spouses who are above the age of 55 years for this second event. Please also inform other senior members of Telugu community that you personally know of and encourage them to join the Association and take part in this forthcoming event.

In this event, an eminent lawyer will give us tips on need and issues of preparing 'Will, Power Attorneys & Estate Planning', important for all of us. Please RSVP your attendance by email to the undersigned before 5 June 2016. Details of the event are given below.

| | |
|---|---|
| ***Date*** | **12 June 2016, Sunday** |
| ***Times*** | **2 to 5.30 PM** |
| ***Venue*** | Ermington Community Centre (Main Hall) |
| ***Address*** | 8 River Road, Ermington, NSW-2115 |
| ***Facilities*** | Disability access, Disability toilet |
| ***Parking*** | **30 spaces onsite as well as street parking** |
| ***Others*** | Heating and Air-conditioning |
| ***Public transport*** | Bus stop on Victoria Road, near Spurway Street (Routes 520, 523, 544, M52) |

As it is a winter month, it will be an indoor event with a talk by a leading lawyer on will, power of attorney and estate planning, and opportunities for general exchange of views/ideas and indoor games and activities in a cosy and comfortable atmosphere. As usual, coffee/tea and biscuits will be provided by our STA.

Thank you for your support!

∞ ∞ ∞ ∞ ∞ ∞

# సంస్కృతం నేర్చుకుందాం

## Spoken Sanskrit – Simple Sentences

*సేకరణ : నాగజ్యోతి లొల్ల*

| Sankrit words/sentence | English Transliteration | English Translation | Telugu Translation |
|---|---|---|---|
| तथैव अस्तु | tathaiva astu | Let it be/So be it. | అలా ఉండనివ్వండి |
| जानामि भोः | jAnAmi bhoH | I know it. | నాకు తెలుసు |
| आम्, तत् सत्यम् | Am, tat satyam | Yes, that is right. | అవును అది నిజం |
| किञ्चित् एव | Kinncit eva | A little. | కొంచెం |
| आगच्छन्तु | Agacchantu | Come in. | లోపలికి దయచేయండి |
| उपविशन्तु | upavishantu | Please sit down. | దయచేసి కూర్చోండి |
| प्रयत्नं करोमि | prayatnaM karomi | I will try. | నేను ప్రయత్నిస్తాను |
| तथा न वदतु | tatha na vadatu | Don't say that. | అలా చెప్పవద్దు |
| अहं न जानामि | ahaM na jAnAmi | I don't know. | నాకు తెలియదు |
| अहं किं करोमि | ahaM kim karomi | What can I do? | నేను ఏమి చెయ్యగలను |
| मौनमेव उचितम् | mounameva ucitam | Better be quiet. | నిశ్శబ్దంగా ఉండటం ఉత్తమం |
| सःसर्वथा अप्रयोजकः | saH sarvathA aprayojakaH | He is good for nothing | అతను ఎందుకూ పనికిరాని వ్యక్తి |
| सः बहु समीचीनः | saH bahu samIcInaH | He is a good fellow. | అతను ఒక మంచి వ్యక్తి |
| पुनःआगच्छन्तु | punaH Agacchantu | Come again. | మళ్ళీ రండి |
| अहं पुनः सूचयामि | ahaM punaH sUcayAmi | I will let you know. | నేను నీకు తెలియజేస్తాను |
| अवश्यं आगच्छामि | avaSyaM AgacchAmi | Certainly, I will come. | నేను తప్పకుండా వస్తాను |



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## జూన్ 2016

శ్రీ దుర్ముఖి నామ సంవత్సర వైశాఖ బ దశమి నుండి జ్యేష్ఠ బ దశమి వరకు

పంచాంగ కర్తలు: నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & శర్మా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **1** | బుధ బ దశమి 5:09<br>ఉత్తరాభాద్ర 5:09 రేవతి 3:10<br>వ 4:9 - 4:51; 15:10 -16:46 | | **17** | శుక్ర శు ద్వాదశి 16:36<br>స్వాతి 3:48<br>వ 10:01 to 11:47 | |
| **2** | గురు బ ఏకాదశి 2:15<br>బ ద్వాదశి 23:07 రేవతి 3:10<br>వ 21:08 to 22:34 | | **18** | శని శు త్రయోదశి 18:27<br>విశాఖ 6:26<br>వ 10:49 to 12:34 | |
| **3** | శుక్ర బ త్రయోదశి 19:43<br>అశ్విని 0:44 భరణి 22:07<br>వ 9:17 to 10:43 | | **19** | ఆది శు చతుర్దశి 20:01<br>అనూరాధ 8:42<br>వ 14:45 to 16:29 | |
| **4** | శని బ చతుర్దశి 16:16<br>కృత్తిక 19:35<br>వ 8:51 to 10:17 | | **20** | సోమ శు పూర్ణిమ 21:04<br>జ్యేష్ఠ 10:39<br>వర్జ్యం లేదు | ● |
| **5** | ఆది బ అమావాస్య 12:55<br>రోహిణి 17:05 వ 9:55 to 11:21<br>వ 22:10 to 23:37 | ● | **21** | మంగళ బ పాడ్యమి 21:34<br>మూల 12:02 వ 10:20 to 12:2<br>వ 22:01 to 23:41 | |
| **6** | సోమ శు పాడ్యమి 9:50<br>మృగశిర 14:53<br>వ 22:44 to 0:14 | శ్రీప్త్యం ప్రారంభం | **22** | బుధ బ విదియ 21:49<br>పూర్వాషాఢ 13:00<br>వ 21:14 to 22:53 | |
| **7** | మంగళ శు విదియ 7:16<br>ఆరుద్ర 13:18<br>వర్జ్యం లేదు | | **23** | గురు బ తదియ 21:34<br>ఉత్తరాషాఢ 13:41<br>వ 17:44 to 19:21 | |
| **8** | బుధ శు తదియ 5:17<br>పునర్వసు 12:16 వ 0:47<br>to 2:19 వ 20:10 to 21:45 | | **24** | శుక్ర బ చవితి 21:01<br>శ్రవణం 13:55<br>వ 17:54 to 19:29 | Term 2 ends VIC |
| **9** | గురు శు చవితి 4:05<br>పుష్యమి 11:59<br>వర్జ్యం లేదు | | **25** | శని బ పంచమి 20:01<br>ధనిష్ఠ 13:48<br>వ 20:54 to 22:29 | |
| **10** | శుక్ర శు పంచమి 3:41<br>ఆశ్లేష 12:40<br>వ 1:09 to 2:47 | | **26** | ఆది బ షష్ఠి 18:50<br>శతభిషం 13:28<br>వ 19:39 to 21:12 | |
| **11** | శని శు షష్ఠి 4:03<br>మఖ 14:02 వ 1:21 to 3:2<br>వ 22:44 to 0:28 | | **27** | సోమ బ సప్తమి 17:13<br>పూర్వాభాద్ర 12:40<br>వ 21:49 to 23:21 | |
| **12** | ఆది శు సప్తమి 5:15<br>పుబ్బ 16:07<br>వర్జ్యం లేదు | | **28** | మంగళ బ అష్టమి 15:16<br>ఉత్తరాభాద్ర 11:33<br>వ 22:52 to 0:23 | |
| **13** | సోమ శు అష్టమి 7:11<br>ఉత్తర 18:51<br>వ 0:08 to 1:55 | Queen's Birthday | **29** | బుధ బ నవమి 13:01<br>రేవతి 10:11<br>వర్జ్యం లేదు | |
| **14** | మంగళ శు నవమి 9:29<br>హస్త 21:46<br>వ 4:16 to 6:04 | | **30** | గురు బ దశమి 10:25<br>అశ్విని 8:26 వ 4:44 to 6:12<br>వ 17:15 to 18:43 | |
| **15** | బుధ శు దశమి 11:51<br>చిత్త పూర్తి<br>వ 6:46 to 8:34 | | NOTES | | |
| **16** | గురు శు ఏకాదశి 14:19<br>చిత్త 0:46<br>వ 7:04 to 8:52 | | సత్యనారాయణం దేవం శుక్లవర్ణం చతుర్భుజం\|<br>శంఖచక్రగదాపద్మ వనమాలా విభూషితం\|\| | | |

| Sydney | | | Melbourne | | |
|---|---|---|---|---|---|
| Sun | Rise | Set | Sun | Rise | Set |
| 1 | 6:51 | 16:54 | 1 | 7:26 | 17:09 |
| 8 | 6:55 | 16:53 | 8 | 7:30 | 17:07 |
| 15 | 6:58 | 16:53 | 15 | 7:33 | 17:07 |
| 22 | 6:59 | 16:53 | 22 | 7:35 | 17:08 |
| 29 | 7:00 | 16:56 | 29 | 7:36 | 17:10 |

| రాహు కాలం | |
|---|---|
| ఆది. | From 16:30 to 18:30 |
| సోమ. | From 07:30 to 09:30 |
| మంగళ. | From 15:00 to 16:30 |
| బుధ. | From 12:00 to 13:30 |
| గురు. | From 13:30 to 15:00 |
| శుక్ర. | From 10:30 to 12:00 |
| శని. | From 09:00 to 10:30 |

గమనిక:
అన్ని సమయములు AEST లో ఇవ్వబడెను
బ - బహుళ/కృష్ణ, శు - శుద్ధ
పూ - పూర్వ, ఉ - ఉత్తర
వ - వర్జ్యం "నుండి" - "వరకు"
తిథి & నక్షత్రం "వరకు"
పూర్తి - తిథి/నక్షత్ర రాత్రి వ్యాప్తి (24 గం)

పంచాంగము దృక్ సిద్ధాంత చిత్ర పక్ష అయనాంశ పద్ధతిని గుణించబడినది.

Graphic designer
మల్లిక్ రాచకొండ


SREENIVAS KUCHI
Registered Tax Agent & Accountant
VINS Taxation Services
Level 1, Suite 37
48-50 George Street
Parramatta NSW 2150
O: (02) 9893 7877
M: 0413 362 797
F: (02) 9893 9566
Email: kuchi@vinstax.com
www.vinstaxation.com.au


TaxNET AUSTRALIA
Suit 7 Level 7,Strathfield Plz.
11 Boulevarde Pde
Strathfield, NSW 2135
Gopal K Gatiganti Ph: 9746 5858 Fax: 9746 5865
Regd. Tax Agent Mob: 0433 333 585
gopal@taxnetaustralia.com.au
www.taxnetaustralia.com.au

# Send money to any bank account in **India**

**$0** fee when you send over **$1000***

## Check our rates on moneygram.com.au

moneygram.com.au
/moneygram @moneygramMe

MoneyGram.
money transfer

Send at:

7-Eleven Good Call

TRAVEL MONEY Oz®

* Fee applies to send amount AUD 1,000 or lower. In addition to the transfer fee, a currency exchange rate may also apply. MoneyGram also makes money from currency exchange. Cash to Account service only available at selected 7-Eleven locations. Call 1300 807 088 (option 2) to find out if this service is available at your local 7-Eleven store. MoneyGram and the Globe are marks of MoneyGram. All other marks are the properties of their respective owners. ©2016 MoneyGram.

And anywhere you see the MoneyGram sign.


New Medical Centre
WESTMEAD
DOCTORS
Now OPEN!
Shop 6, Ground Floor,
Coles Westmead
We are open 7 days!
Bulk Billing
Male and Female GPs
Psychologist
Physio
Podiatrist
Dietitian
Specialists
Ph: 9687 4000

